# సంపాదకీయం


గురువారం 01-08-2024

## వయనాడ్ విలయం

గాడ్స్ ఓన్ కంట్రీ అని చెప్పుకునే కేరళ విలపిస్తోంది. ఈ రాష్ట్రంపై ప్రకృతి మళ్లీ పగబట్టింది. భారీ వర్షాలకు జరిగిన విపత్తు, కేరళను ఘోరంగా దెబ్బతీసింది. భారీవర్షాలకు కొండచరియలు విరిగిపడిన దారుణఘటనలో మృతులసంఖ్య పెరుగుతోంది. ప్రకృతి సౌందర్యానికి నిలయం దక్షిణ భారత దేశంలోని కేరళ రాష్ట్రం. ఈ రాష్ట్రంలో కొబ్బరి చెట్లు.. నదులు.. కొండలు పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. దక్షిణ భారత దేశంలో ఎక్కువ మంది టూరిస్టులు సందర్శించే రాష్ట్రం కేరళనే. అయితే ఈ కేరళపై కొన్నేళ్లుగా ప్రకృతి కన్నెర్రజేస్తోంది. కరోనా సమయంలో దేశంలోనే తొలి కేసు కేరళలోనే నమోదైంది. అక్షరాస్యతలో అగ్రస్థానంలో ఉన్న కేరళ నుంచి లక్షల మంది వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. ఇక వైద్య రంగంలో ఎక్కువ మంది ఉన్న రాష్ట్రం కూడా కేరళనే. అయినా ఇక్కడ వైరస్‌లు, వ్యాధులు విజృంభిస్తున్నాయి. కరోనా, బర్డ్‌ఫ్లూ, నిఫా ఇలా వరుస వైరస్‌లు కేరళవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇక వైరస్‌లతోపాటు.. తాజాగా భారీ వర్షాలు, వరదలు కేరళను ముంచెత్తుతున్నాయి. వరదలకు వందల మంది మృత్యువాత పడుతున్నారు. నాలుగేళ్ల క్రితం వచ్చిన వరదలు కేరళలో విళయం సృష్టించాయి. తాజాగా కేరళలో వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. వాయనాడ్‌లోని ముండక్కై, చూరల్‌మల గ్రామాల్లో పలుచోట్ల కొండచరియలు విరిగిపడడంతో వందల మంది వాటికింద చిక్కుకుపోయారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటనల జరిగింది. దీంతో చాలా మంది నిద్రలోనే కొండచరియల కింద కూరుకుపోయారు. టీ ఎస్టేట్ కార్మికులు నివసించే ప్రాంతం కావడంతో చాలా మంది కూలీలు వాటికింద కూరుకుపోయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అధిఇప్పటిదాకా 120 మంది చనిపోయారు. గాయపడిన వారి సంఖ్య కూడా పెరుగుతోంది. చురల్‌మలా గ్రామం పూర్తిగా ధ్వంసమైంది. కొండచరియల్లో 400 మంది కుటుంబాలు చిక్కుకున్నాయి. ఘటనాస్థలికి వెళ్లే రోడ్డు మార్గాలు ధ్వంసం అయ్యాయి. వరదలో మృతదేహాలు కొట్టుకువస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. వయనాడ్ లోయ ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. సహాయక చర్యలు కొనసాగుతున్నా కొద్దీ మృతదేహాలు వెలుగులోకి వస్తున్నాయి. మరోవైపు వర్షం కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది. పర్యటక ప్రాంతమైన మెప్పాడలో పరిస్థితి ఘోరంగా ఉంది. ఇక్కడి ముండకై ప్రాంతంలో భారీ సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. ఇదిలాఉంటే.. అర్థరాత్రి వేళ ప్రమాదం జరిగిన సమయంలో బాధితుల ఫోన్లు విపరీతంగా మోగినట్లు గుర్తించారు. ఫోన్ సంభాషణలు.. బాధితుల ఆక్రందనలను స్థానిక మీడియా ప్రత్యక్ష ప్రసారం చేసింది. తమను కాపాడాలంటూ ఫోన్ ల ద్వారా స్థానికులు వేడుకున్నారు. చురల్మల ప్రాంతంలోని ఓ మహిళ తమ వారికి ఫోన్ చేసి.. ఇల్లు మొత్తం శిథిలాల్లో చిక్కుకుపోయింది. అక్కడి నుంచి బయటకు లాగి ప్రాణాలు కాపాడాలని కోరుతున్నట్లు ఉంది. ఆమె బిగ్గరగా ఏడుస్తూ కాపాడండి అంటూ వేడుకుంది. పలువురు అర్థరాత్రి ప్రమాదం జరిగిన సమయంలో తమ బంధువులు, స్నేహితులకు ఫోన్లు చేసి తమ కాపాడాలని వేడుకున్నారు. కొండచరియలు విరిగిపడిన ఘటనపై రాహుల్ గాంధీ తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. తమ వాళ్ళను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వాయనాడ్ జిల్లాలోని విపత్తు ప్రదేశంలో కీలకమైన చురల్మల వద్దనున్న వంతెన కూలిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. అయితే, కొండచరియలు విరిగిపడటంతో ఇళ్లు, వాహనాలు భారీగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి వీడియో వైరల్ అవుతుంది. ఈ వీడియోనుచూస్తే ప్రమాద తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఈ వీడియోలో కొండచరియలు విరిగిపడటంతో ఇళ్లు, వాహనాలు, చెట్లు ధ్వంసమయ్యాయి. కేరళను ఆదుకోవాలని రాజ్యసభలో కేంద్రానికి కేరళ ఎంపీలు విజ్ఞప్తి చేశారు. కేరళకు తక్షణం రూ. 5 వేల కోట్లు కేటాయించాలని ఎంపీలు కోరారు. వయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరోవైపు కోజికోడ్, మలప్పురం, వాయనాడ్ కాసరగోడ్ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదేవిధంగా పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, త్రిసూర్ పాలక్కాడ్‌లలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కేరళలోని వాయనాడ్‌లోని మెప్పడి పంచాయతీలో కొండచరియలు విరిగిపడటంతో భారీ నష్టం వాటిల్లిందని భారత సైన్యం వెల్లడించింది. వందలాది మంది చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. పౌర అధికారానికి సహాయం అందించమంటూ అభ్యర్థనను అందుకున్న సైన్యం.. 122 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ (టెరిటోరియల్ ఆర్మీ) రెండు బృందాలు, కన్నూర్‌లోని డిఎస్‌సి సెంటర్ నుండి రెండు కంటెంజెంట్లు సహా నాలుగు బృందాలను సమీకరించింది.

## ఇది అత్యంత బాధాకరమైన విపత్తు.. వయనాడ్ విలయంపై సీఎం పినరయి విజయన్

కేరళ : వయనాడ్ లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. ఇప్పటి వరకూ 144 మృతదేహాలను వెలికి తీసినట్లు ప్రకటించారు. కొండచరియలు విరిగిపడిన ఘటనపై సీఎం మాట్లాడారు. ఇది ఊహించని, చాలా బాధాకరమైన విపత్తు అని పేర్కొన్నారు.'వయనాడ్‌లో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయి. ఇది ఊహించని, అత్యంత బాధాకరమైన విపత్తు. రెస్క్యూ బృందాలు ఇప్పటి వరకూ 144 మృతదేహాలను వెలికితీశారు. అందులో 79 మంది పురుషులు, 64 మంది మహిళలు ఉన్నారు. ఇంకా 191 మంది




గల్లంతయ్యారు. వారి కోసం గాలింపు ప్రయత్నాలు సాగుతున్నాయి. విపత్తు ప్రాంతం నుండి వీలైనంత ఎక్కువ మందిని తరలించేందుకు రెస్క్యూ టీమ్ శ్రమిస్తోంది. రక్షించిన వారికి అవసరమైన వైద్య చికిత్సను అందిస్తున్నాం' అని సీఎం పినరయి విజయన్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ మేరకు కేరళలో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యంపై పార్లమెంట్‌లో ప్రకటన చేశారు. ఈ ప్రకృతి వైపరీత్యం గురించి పినరయి విజయన్ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వాన్ని వారం రోజుల ముందే హెచ్చరించినట్లు చెప్పారు. జులై 23నే అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసి.. కేంద్రం తొమ్మిది ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేరళకు పంపినట్లు తెలిపారు. కానీ, కేరళ ప్రభుత్వం సకాలంలో ప్రజలను తరలించలేదన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాల రాకతో పినరయి విజయన్ ప్రభుత్వం అప్రమత్తమై ఉండి ఉంటే.. ఇప్పుడు ఇన్ని మరణాలు సంభవించేవి కావని షా పేర్కొన్నారు. కేరళలో ఘోర ప్రకృతి విపత్తు సంభవించింది. వయనాడ్ జిల్లాలోని మెప్పడి, చూరల్‌మల గ్రామాలతో పాటు ముండక్కై పట్టణంపై కొండచరియలు విరుచుకుపడ్డాయి. మంగళవారం తెల్లవారు జామున 2 గంటల నుంచి 6 గంటల మధ్య మూడుసార్లు కొండచరియలు తెగిపడ్డాయి. దీంతో వందలాది ఇండ్లు, దుకాణాలు నేలమట్టమయ్యాయి. చాలా ఇండ్లు వరద, బురదలో మునిగిపోయాయి. వీటిల్లో చిక్కుకున్న ప్రజలు తమను కాపాడమని హాహాకారాలు చేస్తున్నారు. పదుల సంఖ్యలో మృతదేహాలు, మనుషుల శరీర అవయవాలు చలియార్ నదిలో కొట్టుకుపోతున్నాయి. ఇక్కడి తోటల్లో పని చేసేందుకు అస్సాం, పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన దాదాపు 600 మంది ఆచూకీ తెలియడం లేదు. ప్రాణనష్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రకృతి అందాలకు చిరునామాగా ఉండే ఈ ప్రాంతమంతా ఇప్పుడు విపత్తు సృష్టించిన విలయంతో హృదయవిదారకంగా మారింది. ఈ విలయంలో దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని స్థానిక మీడియా అంచనా వేసింది. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## గంజాయి..దొంగతనం కేసులలో నింధితులుగా ఉన్న వారు వారి నెరప్రవృతిని మార్చుకోవాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్

రాజన్న సిరిసిల్లజూలై 31 )గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్‌గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో పట్టుబడిన వారికి స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. అనంతరం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్సై రామ్మోహన్, పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నా మీద ఎందుకింత కక్ష.. సూటిగా ప్రశ్నించిన సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్ : వెనకాల ఉండే అక్కలు.. ఇక్కడ ఉండి చెప్పి చెప్పి ఇక్కడ ముంచి అక్కడ తేలారు. ఆ అక్కల మాటలు వింటే.. జూబ్లీ బస్టాండ్లో కూర్చోవాల్సి వస్తది అని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. సీఎం ఏ పార్టీలో నుంచి వచ్చారు..? ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి మారారు.? వీటిన్నింటిపై తప్పకుండా చర్చ పెడుతాం. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి నా ఇంటి మీద వాలితే కాల్చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నారు. మరి ఎంత మంది ఉన్నారు.. ఎంత మందిని కాల్చేస్తారు. ఎందుకు చేర్చుకున్నారు..? ఇప్పుడేమో సీఎం ఎంజాయ్ చేస్తున్నారు అని సబితా ఇంద్రారెడ్డి నిప్పులు చెరిగారు. గుండె మీద చేయి వేసుకుని చెప్పాలి సీఎం. ఆ రోజు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పుడు ఒక అక్కగా రేవంత్‌ను ఆశీర్వదించాను. బాబు నువ్వు గొప్పగా ఎదుగుతావు.. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతావు అని చెప్పి పార్టీలోకి ఆహ్వానించాను. ఇప్పుడు నా మీద ఎందుకు కక్ష



తీర్చుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకు నన్ను టార్గెట్ చేశారు. నీ వెనుకాల కూర్చున్న అక్కలను నమ్ముకోవద్దు మోసం చేస్తరు అని సీఎం అన్నారు. ఏం మోసం చేసినం అధ్యక్షా..? ఏం ముంచినం అధ్యక్షా..? ఈయనను ముంచామా అధ్యక్షా..? ఈయనను బతిమాలిడి పార్టీలోకి రావాలని, భవిష్యత్‌లో ఈ పార్టీకి ఆశా కిరణం అవుతావు అని ఆహ్వానించాను. రేవంత్‌ను గుండె మీద చేయి వేసుకోమని చెప్పమను. ఏం మోసం చేశాను.. ఎన్నికల సమయంలో కూడా అదే మాట్లాడారు. ఎందుకు టార్గెట్ చేస్తున్నారు. ఎందుకు అవమానిస్తున్నావ్.. నాపై చేసిన వ్యాఖ్యలను రేవంత్ విత్ డ్రా చేసుకోవాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి మాటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు వంత పాడారు. సభా నాయకుడు సబిత పేరు పెట్టి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ఎవరి గురించి మాట్లాడలేదు, ఒక సూచన, సలహా ఇచ్చారు అంతే అని శ్రీధర్ బాబు అన్నారు.

## ఘనంగా ప్రారంభమైన తాండూర్ ఉర్సు ఉత్సవాలు

### ఈ ఉత్సవాలకు వంద ఏండ్ల చరిత్ర
### వివిధ రాష్ట్రాల నుండి భక్తుల రాక
### కట్టుదిట్టంగా పోలీసే భద్రత ఏర్పాట్లు

తాండూర్ జూలై 31 (న్యూస్ పల్స్)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే బెల్లంపల్లి నియోజకవర్గంలో గల తాండూర్ ఉరుసు ఉత్సవాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఈ మేరకు బుధవారం తాండూర్ గ్రామంలోని దర్గా వద్ద ఘనంగా ఉరుసు ఉత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ ఉరుసు ఉత్సవాలు గత 100 సంవత్సరాల నుండి కొనసాగుతున్నాయి. ఈ యొక్క ఉత్సవాల్లో కవాలి నృత్యాలు సైతం ఉండనున్నాయి. ఇందుకుగాను వివిధ రాష్ట్రాల నుండి కళాకారులను రప్పిస్తున్నారు. అవి అక్కడికి వచ్చిన భక్తులను ఎంతగానో అలరింపచేస్తూ, ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా కవాలి నృత్యాలు తిలకించడానికి చిన్నా, పెద్దా తేడా లేకుండా హాజరవుతారు. రాత్రింబవళ్లు అక్కడ కాలక్షేపం చేయడం ప్రతీ ఏట కనబడుతుంది. ఎంతో ప్రాముఖ్యం గల ఈ ఉరుసు ఉత్సవాలను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుండి సైతం భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద ఎత్తున తరలి రానున్నారు. కుల, మత వర్గాలకు అతీతమైనది కావడంతో ఈ ఉత్సవంకు ఎంతో ప్రాధాన్యం, ప్రాముఖ్యం సంతరించుకుంది. దీంతో సబ్బండ వర్గాలు తరలి రావడం మనకు కనిపిస్తుంది. కొంత మంది ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి ముందస్తుగానే తాండూర్ మండల కేంద్రానికి చేరుకున్నారు. వారి వారి సమీప బంధువుల ఇళ్లళ్ళకు చేరుకున్నారు. ఈ వేడుకలకు దర్గా కమిటీ ముందస్తు ఏర్పాట్లను సైతం పూర్తి చేశారు. ఈ మేరకు దర్గా చుట్టుప్రక్కల సమీప పరిసరాలను పరిశుభ్రం చేశారు. దర్గా నిర్మాణాలకు సైతం రంగులు అద్ది అలంకరింప చేశారు. ఈ ఉ త్సవాలకు రానున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కాకుండా ఏర్పాట్లు చేసినట్లు దర్గా కమిటీ ఇదివరకే ప్రకటించింది. సందర్శకుల సౌకర్యార్థం చిరు వ్యాపార సముదాయాలు వెలిశాయి. ఈ సమదాయాల్లో తినుబండారాల నుండి మొదలుకొని పిల్లల ఆట వస్తువుల వరకు లభించును. ఈ రెండు రోజుల ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా దర్గా కమిటీకి పోలీసు వారు సైతం దిశా నిర్దేశం చేస్తున్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### నేటి మొక్కలే రేపటి వృక్షాలు

సిద్దిపేట జూలై 31 (న్యూస్ పల్స్)కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురా మొక్కలు నాటారు. అనురాధ మాట్లాడుతూ సమతుల్యమైన ఆహ్లాదకరమైన వాతావరణం గురించి మొక్కలు చాలా ముఖ్యం. భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగింది, పరిశుభ్రత, పచ్చదనము, ఆహ్లాదకరమైన వాతావరణము గురించి మొక్కలు చాలా ముఖ్యం అందులో భాగంగా కమిషనరేట్ కార్యాలయం పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి 800 మొక్కలు నాటడం జరిగింది. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటి సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పచ్చతనముతో ఉంచాలని అధికారులకు సూచించారు.

## మహిళలు చిన్నారుల భద్రత కోసం రూ.13,412 కోట్లు ఖర్చు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి


ఢిల్లీ,పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నకు వివరాలు వెల్లడించిన మంత్రి సంజయ్. దేశంలోని మహిళల భద్రత కోసం వివిధ పథకాలు, కార్యక్రమాల కింద రూ. 13,412 కోట్లు ఖర్చు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మహిళా భద్రతా పథకాల కింద మహిళలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను నిర్వహించే పరిశోధకులతోపాటు ప్రాసిక్యూటర్ల సామర్థ్యం పెంపొందించేందుకు శిక్షణ ఇచ్చే నిబంధన ఉందా? ఏయే కార్యక్రమాలు అమలు చేస్తున్నారంటూ ఎంపీ నీరజ్ శేఖర్ అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ బదులిచ్చారు. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు హోం మంత్రి ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఆ వివరాలను సభలో వివరించారు. అవేమిటంటే. ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం కోసం రూ. 3375 కోట్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ కోసం రూ. 531.24 కోట్లు, స్కీం ఫర్ మోడర్నైజేషన్ ఆఫ్ ఫోరెన్సిక్ కోసం రూ. 280 కోట్లు, జైళ్ల ఆధునీకరణ కోసం రూ. 950 కోట్లు, రాష్ట్ర సైన్స్ ఫోరెన్సిక్ లాబరేటరీల పటిష్టత కోసం రూ. 106.75 కోట్లు, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీలు, ఫోరెన్సిక్ డేటా సెంటర్, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీల ఆధునీకరణకు రూ. 354.25 కోట్లు, సేఫ్ సిటీ ప్రాజెక్ట్ కోసం రూ. 2840 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అట్లాగే శిక్షణ, సామర్థ్యం పెంపు కోసం రూ. 76.5 కోట్లు, పేద ఖైదీల కోసం రూ. 60 కోట్లు, మానవ అక్రమ రవాణా నిరోధక యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, యూనిట్ కోసం రూ. 113.76 కోట్లు, మహిళా హెల్ప్ డెస్కుల కోసం రూ. 164.2 కోట్లు, చండీఘడ్ లో డీఎన్ఏ ల్యాబ్ ఏర్పాటు కోసం రూ. 42.84 కోట్లు, మహిళలు, చిన్నారులపై సైబర్ నేరాల నియంత్రణ కోసం రూ. 224.76 కోట్లు, సెంట్రల్ విక్టిమ్ కాంపోజిషన్ ఫండ్ కోసం రూ. 200 కోట్లు, దిల్లీ పోలీస్ స్కీం ఫర్ ప్రొవైడింగ్ ఫెసిలిటీ ఆఫ్ సోషల్ వర్కర్స్ , కౌన్సిలర్స్, న్యూ బిల్డింగ్ ఫర్ విమెన్ సెంట్రిక్ ఫెసిలిటీస్ ఫర్ స్పెషల్ నీడ్స్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ కోసం రూ. 38.8 కోట్లు, నేషనల్ ఫోరెన్సిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ మెంట్ స్కీం కోసం రూ. 2254 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. మొత్తంగా రూ. 13,412 కోట్లు మన అమ్మలు, అక్కలు, చెల్లెళ్ళు, బిడ్డల కోసం ఖర్చు పెడుతున్నట్లు వివరించారు.

# కడప కేడర్ కు భారీ ఆశలు

కడప, జూలై 31  ఐదేళ్ల జగన్ పాలనలో కడప జిల్లాలో టీడీపీ కేడర్ కుదేలైంది. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ శ్రేణుల్లో కసి వచ్చింది. చంద్రబాబు రిలీజ్ అయ్యే వరకు కడప జిల్లా వ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో రోజూ నిరసనలు తెలిపారు. వైసీపీ వారి దాడులను తట్టుకుని పార్టీ కోసం కష్టపడ్డారు. ఇలా కష్టపడ్డ వారంతా ఇప్పుడు నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెంచుకున్నారు.కడప జిల్లాలో జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు గాను టీడీపీ ఏడు చోట్ల గెలుపొందింది. వైసీపీ స్థాపన నుంచి ఆ పార్టీకి కంచుకోటగా మారిన జగన్ సొంత జిల్లాలో టీడీపీ పాగా వేయగలిగింది. మిగిలిన జిల్లా సంగతి ఎలా ఉన్నా జగన్ సొంత జిల్లాలో టీడీపీ ఘన విజయం సాధించడం. ఇక పులివెందులలో కూడా జగన్ మెజార్టీని సమానికి సగం తగ్గించడం మామూలు విషయం కాదంటున్నారు. ఆ విజయం కోసం జిల్లా టీడీపీ నేతలు అహర్నిశలు కృషి చేశారు. కొందరు టికెట్ ఆశించి కష్టపడ్డారు. సమీకరణల నేపథ్యంలో వారికి టికెట్ ఇవ్వకుండా వేరేవారికి ఇచ్చారు. టికెట్ ఆశించి భంగపడ్డవారు కూడా పార్టీ విజయానికి కష్టపడ్డారు.కడపలో టీడీపీ ఇన్చార్జిగా అమీరాబాబు కొనసాగారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన కడప ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. అలాగే అలంఖాన్‌పల్లెకు చెందిన లక్ష్మీరెడ్డి కుటుంబం కూడా టికెట్ ఆశించింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివి జన్లకు గాను ఒకేఒక్క డివిజన్లో టీడీపీ గెలుపొందింది. ఆ ఒక్కటి అలంఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి కుటుంబం వారిదే కావడం గమనార్హం. దీంతో కడప టికెట్ రేసులో లక్ష్మిరెడ్డి కోడలు, 19వ డివిజన్ కార్పొరేట్ ఉమాదేవి పేరు బలంగా వినిపించింది.అనూహ్యంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి సతీమణి మాధవి తెరపైకి వచ్చారు. లక్ష్మి రెడ్డి, కోడలు ఉమాదేవి టికెట్ కోసం అప్పట్లో లోకేశ్ ను కూడా కలిశారు. న్యాయం చేస్తామంటూ అప్పట్లో లోకేశ్, చంద్రబాబు వారికి హామీ ఇచ్చారంటారు. అమీరాబాబు కూడా కడపలో టీడీపీ జెండా పాతడానికి తనవంతు కృషి చేశారు. అలా పార్టీ కోసం కష్టపడిన వారంతా వైసీపీ దాడులకు ఎదురొడ్డి నిలిచి తమ ఆస్తులు కూడా పోగొట్టుకున్నట్లు చెబుతారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రావడంతో ఎలా గైనా న్యాయం చేస్తారని వారంతా నమ్మకంతో కనిపిస్తున్నారు.టీడీపీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పార్టీలో ఉన్నారు. టీడీపీ నిర్వహించే మహానాడు, ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి వేడుకలతో పాటు పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటూ ఉంటారు. జగన్ జిల్లాలో ఎన్ని ప్రతిపబంధకాలు ఎదురైనా పార్టీ మారకుండా టీడీపీనే అంటిపెట్టుకుని ఉన్నారు. ప్రస్తుతం ఆయన నామినేటెడ్ పదవిపై ఆశ పెట్టుకుని ఉన్నారు. వారితో పాటు నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి సైతం పదవి ఆశిస్తున్నారు. ఎన్నికల్లో ఆయన ఏరియాలో అన్ని పోలింగ్ బూతుల్లో టీడీపీకి అధిక్యత వచ్చింది. దీంతో. తనకు ఏదో ఒక పదవి వస్తుందని ఆయన నమ్ముతున్నారట.మరో వైపు బలిజ కోటాలో తనకు ఏదైనా పదవి వస్తుందని హరిప్రసాద్ అనే నాయకుడు భావిస్తున్నారంటారట. ఇంకా పలువురు ఆశ పడుతున్నారట. బద్వేలులో కూటమి అభ్యర్థిగా బీజేపీ పోటీ చేసి ఓడింది. ఇప్పుడు అక్కడ పదవుల పంపిణీ చాలా కీలకంగా మారిందంటున్నారు. గతంలో వైసీపీలో ఉన్న నేతలే ఇప్పుడు మళ్లీ కూటమి పార్టీల్లో దీంతో మొదటి నుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న తమకు అన్యాయం జరుగుతుందేమో అని టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారట. ఇక మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుకోసం కుటమి శ్రేణులు కష్టపడ్డాయి. ఇప్పుడు పదవులపై మూడు పార్టీల్లో చాలా మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు.ప్రొద్దుటూరులో ప్రస్తుత ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో పాటు మాజీ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి మరో టీడీపీ నేత సురేశ్‌నాయుడు టికెట్ ఆశించారు. వైసీపీ తప్పుడు కేసులు నమోదు చేయడంతో అప్పట్లో ప్రవీణ్ కుమార్రెడ్డి రెండుసార్లు జైలుకు వెళ్లి వచ్చారు. ఇక్కడ నామినేటెడ్ పదవుల సీజన్ మొదలవ్వడంతో ప్రవీణ్ కుమార్రెడ్డి, లింగారెడ్డి, సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, ముక్తియార్ పాటు మరికొందరు పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఇక జమ్మలమడుగులో బీజేపీ నుంచి ఆదినారాయణరెడ్డి గెలుపొంచారు.పదవుల పంపిణీలో టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట ఆ పార్టీకి 60 శాతం, జనసేనకు 30 శాతం, 10 శాతం బీజేపీకి ఇచ్చేలా రాష్ట్రస్థాయిలో నిర్ణయం జరిగిందంటున్నారు. జనసేన ఎమ్మెల్యే ఉన్న చోట ఆపార్టీకి 60 శాతం, టీడీపీకి 30, బీజేపీ 10 శాతం, బీజేపీ ఉన్న చోట ఆ పార్టీకి 50, మిగతా 50 శాతం పదవులు టీడీపీ, జనసేనలు పంచుకోనున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కష్టపడ్డాయి.ఆ క్రమంలో జమ్మలమడుగులో 50 శాతం పదవులు బీజేపీకి పోతే మిగతావిటీడీపీ, జనసేన పంచుకోనున్నాయి. ఇక్కడ టీడీపీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తమ వర్గీయులకు పదవులు ఇప్పించుకోవడానికి కసరత్తు చేస్తున్నారు. భూపేష్‌రెడ్డి స్వయంగా ఆదినారాయణరెడ్డి సోదరుడి కుమారుడే అవ్వడంతో పదవుల పంపకాలు సజావుగా సాయిపోయే పరిస్థితి కనిపిస్తుంది. కమలావురంలో పుత్తా చైతన్యరెడ్డి, పులివెంచులలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి నేతృత్వంలో పదవుల పంపిణీ జరగనుందట.ఈ సారి ఎమ్మెల్యేలు, స్థానిక నేతల సిఫార్సులు లేకుండా కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇచ్చే దిశగా పార్టీల పెద్దలు అభిప్రాయసేకరణ చేస్తున్నారంట. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అవి ఎప్పుడు జరిగినా వైసీపీని అడ్రస్ లేకుండా చేయాల్న పట్టుదలతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఉన్నారంట. అందుకే ఈ సారి రికమండేషన్స్ పట్టించుకోకుండా నిజంగా పార్టీ కోసం కష్టపడ్డ హార్డ్‌కోర్ కేడర్‌కి పదవుల్లో ప్రయారిటీ ఉంటుందంటున్నారు.

# గూగుల్ సెర్చ్ లో డొక్కా సీతమ్మ...

కాకినాడ, జూలై 31, క్కా సీతమ్మ.. ప్రస్తుతం ఈ పేరు మార్మోగుతోంది. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టింది.దీంతో డొక్కా సీతమ్మ గురించి బలమైన చర్చ ప్రారంభమైంది.ఆమె ఎవరు? స్వాతంత్ర సమరయోధురాలా? దేశ నాయకురాలా? అంటూ అందరిలో అనుమానం ప్రారంభమైంది. ఆమె గురించి కొంతమందికి మాత్రమే తెలుసు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డొక్కా సీతమ్మ గురించి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆమె పేరిట క్యాంటీన్లను తెరుస్తామని ప్రకటించారు. అయినా సరే డొక్కా సీతమ్మ గురించి ఎక్కువమందికి తెలియదు. తాజాగా ప్రభుత్వం ఆమె పేరును గౌరవిస్తూ పథకానికి పెట్టిన వేళ.. ఆమె గురించి ఒకసారి సమగ్రంగా తెలుసుకుందాం. తూర్పుగోదావరి జిల్లా మండపేటలో1841లో డొక్కా సీతమ్మ జన్మించారు. చిన్నతనంలోనే తల్లి నరసమ్మ చనిపోయారు. ఇంటి పనులు చక్కదిద్దడం, అతిథులకు, చుట్టాలకు మంచి ఆతిథ్యం ఇవ్వడం, ఆప్యాయతతో గౌరవించడం ప్రాథమిక స్థాయి నుంచి అలవర్చుకున్నారు. అందుకే ఆమె తండ్రి భవాని శంకరాన్ని అంతా బువ్వన్నగా పిలుచుకుంటారు. సీతమ్మకు యుక్త వయసు రాగానే లంకల గన్నవరం గ్రామానికి చెందిన వేద పండితులు డొక్కా జోగన్నతో వివాహం జరిగింది. ఆకలి అన్నవారికి అన్నం పెట్టే అవకాశం ఇస్తేనే తాను వివాహం చేసుకుంటానని సీతమ్మ అప్పట్లో కండిషన్ పెట్టినట్లు తెలుస్తోంది. అందుకు జోగన్న అంగీకరించి సీతమ్మను వివాహం చేసుకున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు సీతమ్మ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగించారు. పేదల ఇళ్లలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు సైతం సాయం అందించేవారు ఆమె. రోజు వందలాది మంది బాటసారులు, పేదలకు ఆమె ఉచితంగా భోజనాలు పెట్టేవారు. ప్రకృతి విపత్తుల సమయంలో నిరాశ్రయులకు కడుపు నింపేవారు. అలా ప్రాచుర్యం పొందారు డొక్కా సీతమ్మ. గోదావరి జిల్లాల అన్నపూర్ణగా ఎక్కువమంది ఆమెను అభివర్ణించేవారు.గోదావరి జిల్లాలో డొక్కా సీతమ్మ పేరు సుపరిచితం. ఆమె ఎంతగానో ప్రాచుర్యం పొందారు. ఆమెను గోదావరి ప్రజలు కీర్తించేవారు. 60 సంవత్సరాల క్రితమే నిడదవోలులో స్వాతంత్ర్య సమరయోధుడు చింతలపాటి మూర్తి రాజు డొక్కా సీతమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ గ్రామంలో ధర్మ సంస్థల తరపున ఏర్పాటు అయిన పాఠశాలకు డొక్కా సీతమ్మ ఓరియంటల్ పురపాలక ఉన్నత పాఠశాలగా నామకరణం చేశారు. ఆరు నుంచి పదో తరగతి వరకు వేలాదిమంది విద్యార్థులు అక్కడ విద్యాబుద్ధులు నేర్చుకున్నారు. గోదావరి జిల్లాలకు చెందిన స్వతంత్ర సమరయోధులకు, సీనియర్ నేతలకు డొక్కా సీతమ్మ చరిత్ర తెలుసు. ఆమె ఔన్నత్యం తెలుసు.అయితే ఈ తరం వారికి తెలిసేలా చేసింది మాత్రం పవన్ కళ్యాణ్. ఎన్నికలకు ముందు డొక్కా సీతమ్మ పేరుతో క్యాంటీన్లు తెస్తామని పవన్ ప్రకటించారు. అప్పట్లోనే ఆమె పేరు చర్చనీయాంశంగా మారింది. అందరూ దేశ నాయకురాలిగా భావించారు. కానీ ఆమె పేదల కడుపు నింపిన అన్నపూర్ణగా తెలిసింది కొంతమందికే. తాజాగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం.. మరోసారి వార్తల్లో నిలిచారు ఆమె. దీంతో ఎక్కువ మంది గూగుల్ లో సెర్చ్ చేయడం ప్రారంభించారు. ఆమె పేరును వెతికే ప్రయత్నం చేశారు.ఇటీవల నారా లోకేష్ విద్యా శాఖకు సంబంధించి సంక్షేమ పథకాల పేర్లు మార్చారు. దేశ నాయకులతో పాటు మహనీయుల పేర్లను జత చేశారు. ఇప్పటివరకు రాజకీయ పార్టీల నేతలు, పార్టీ అధినేతల పేర్లతో పథకాలు నడిచాయి. కానీ పవన్ పుణ్యమా అని పేర్లు మార్పు చేసుకున్నాయి. ప్రభుత్వ పథకాలకు రాజకీయ నేతల పేర్లు పెట్టడం తనకు నచ్చదని పవన్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. ఎన్నికల ముందు పవన్ డొక్కా సీతమ్మ పేరును ప్రతిపాదించారు. అయితే ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఉండడంతో.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కడుపు నింపే పథకానికి ఆమె పేరు పెట్టడం విశేషం.



# అన్నీ వేళ్లు పెద్దిరెడ్డి వైపే చూపు



తిరుపతి, జూలై 31, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చుట్టూ వల బిగుస్తుంది. త్వరలోనే ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్త ప్రభుత్వం ప్రధాన లక్ష్యం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే. ఆయనపై కేసులు నమోదయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రధాన శత్రువు జగన్ అయినప్పటికీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం పొలిటికల్ గేమ్ లో తొలి వికెట్ తీసి బాధ రుచి చూపించాలన్న ఉద్దేశ్యంతో పాలకపక్షం ఉన్నట్లు కనిపిస్తుంది. అందుకు అనేక అవకాశాలు కూడా కలిసి వస్తునాయి. పెద్దిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోలిగితే మిగిలిన వైసీపీ నేతల నోళ్లు ఆటోమేటిక్ గా మూతపడిపోతాయన్న ఆలోచనలో పాలకపక్షంలో స్పష్టంగా కనిపిస్తుంది.గత ప్రభుత్వ హయాంలో... గత ప్రభుత్వ హయాంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, దూళిపాళ్ల రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి ఇలా ఒక్కరేమిటి.. నోరున్న నేతలందరినీ వివిధ కేసుల్లో ఇరికించారన్న ఆరోపణలు వినిపించాయి. వారిపై తప్పుడు కేసులు పెట్టి జైళ్లలో మగ్గిపోయేలా చేశారని టీడీపీ నేతలు పదే పదే ఆరోపిం చేవారు. అప్పట్లో అదే టీడీపీకి ప్రధాన ప్రచారంగా మారింది. సీనియర్ నేతలను లోపల వేస్తే మిగిలిన నేతలు దారిలోకి వస్తారన్న ఏకైక లక్ష్యంతోనే నాటి వైఎస్ జగన్ ప్రభుత్వం తమ లీడర్లపై అక్రమ కేసులను బనాయించి జైలు పాలు చేసిందన్న ఆరోపణలు చేశారు. చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి బెయిల్ పై బయటకు వచ్చారు. చివరకు పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడును కూడా వదలలేదు. ఆయనపై స్కిల్ డెవలెప్‌మెంట్ కేసు నమోదు చేసి రాజమండ్రి జైలులో 52 రోజులు ఉంచి విషయాన్ని గుర్తు చేస్తున్నారు. న్నిరోజులంటే? రాజకీయ వైరమే కాకుండా... ఇప్పుడు అదే ఫార్ములాను చంద్రబాబు ప్రభుత్వం కూడా వైసీపీ నేతలపై ప్రయోగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జగన్ కు అత్యంత ఆప్తుడు మాత్రమే కాదు. చంద్రబాబుకు ప్రధాన శత్రువు. అంతే కాదు దశాబ్దాల కాలం నుంచి వీరిద్దరి మధ్య రాజకీయ వైరం కొనసాగుతు ంది. గతంలో ఎప్పుడూ ఇలా రాజకీయ కక్షలు దిగకపోయి నప్పటికీ ఈసారి మాత్రం పెద్దిరెడ్డి చేసిన అక్రమాలను వెలికి తీసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ఖచ్చితమైన అభిప్రాయం లో ఉంది. అందుకోసమే ఫస్ట్ ప్రయారిటీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయ్యారు. ఆయన చుట్టూ ఇప్పటికే అనేక కేసులు వేలాడుతున్నాయి. జరుగుతుండటంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై కేసులు నమోదు సమాచారంమదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంటలు చెలరేగి కీలక కంప్యూటర్లు, దస్త్రాలన్నీ దగ్గమయ్యాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఆర్డీవో హరి ప్రసాద్‌తో పాటు 37 మంది సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారించారు. కాల్‌డేటాపైనా ఆరాతీశారు. చుక్కల భూములు, 22ఏ ల్యాండ్స్, రిజర్వాయర్లకు సంబంధించిన భూములు, అసైన్మెంట్ ల్యాండ్స్‌కి సంబంధించిన రికార్డులన్నీ భద్రంగా ఉన్నాయా? లేదా? అన్నది తేల్చే పనిలో పడ్డారు. మదనపల్లె ఫైళ్ల దగ్ధం కేసులో ముగ్గురిపై సస్పెన్షన్ వేటు పడింది.

# దుమ్మురేపుతున్న జనసేన...

విజయవాడ, జూలై 31, ఏపీ పొలిటికల్ హిస్టరీలో జనసేనది ప్రత్యేక స్థానం. మొన్నటి వరకు ఫెయిల్యూర్ పార్టీ. కానీ ఈ ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించడంతో జనసేన పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తన పార్టీ అభ్యర్థులు గెలవడమే కాదు.. ఏపీలో ఎన్డీఏ కూటమి గెలుపునకు కూడా పవన్ కళ్యాణ్ కారణమని నేషనల్ మీడియాలో ప్రత్యేక కథనాలు వచ్చాయి. ప్రధాని మోదీ అయితే పవన్ కాదు.. తుఫాన్ అంటూ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ స్టామినాను జాతీయస్థాయిలో పెంచారు. 2014 ఎన్నికల నాటికి ఆవిర్భవించింది జనసేన. కానీ ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. రాష్ట్రంలో టిడిపికి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపారు పవన్. రెండు చోట్ల మద్దతిచ్చిన వారే గెలిచారు. 2019 ఎన్నికల్లో ప్రత్యేక పరిస్థితుల్లో ఎవరికి వారే ఒంటరిగా పోటీ చేశారు. జనసేన ఒకచోట మాత్రమే గెలిచింది. రెండు చోట్ల పోటీ చేసిన పవన్ ఓడిపోయారు. దీంతో జనసేన అంటేనే ఒక రకమైన ప్రచారం ప్రారంభమైంది. అదొక పార్టీయేనా అని ఎగతాళి చేసిన వారు సైతం ఉన్నారు. ముఖ్యంగా వైసీపీ నేతలు జనసేన విషయంలో హేళనగా మాట్లాడేవారు.కానీ ఈ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది జనసేన. పొత్తులో భాగంగా 21చోట్ల పోటీ చేసి విజయం సాధించింది. శత శాతం విజయాన్ని నమోదు చేసుకుంది. అయితే క్షేత్రస్థాయిలో జనసేనకు ఉండే అభిమానులు సంఘటితం కావడం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైంది. ఇప్పుడు మరో రికార్డుకు దగ్గరగా ఉంది జనసేన. పది లక్షల సభ్యత్వ నమోదు దాటడం విశేషం.పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం పై నాయకత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఈ నెల 18 నుంచి సభ్యత్వ నమోదు ప్రారంభించారు. అయితే వారం రోజుల వ్యవధిలోనే 10 లక్షల సభ్యత్వాలు నమోదు కావడం విశేషం. అందుకే ఈ సభ్యత్వ నమోదు గడువును పెంచింది జనసేన. మరో వారం రోజులపాటు సభ్యత్వ నమోదు చేసుకోవచ్చని సూచించింది. ఈ మేరకు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఈ విషయాన్ని వెల్లడించారు.ప్రతి నియోజకవర్గంలో 5000 మంది క్రియాశీల సభ్యత్వం తీసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జనసేన విజయం సాధించిన నేపథ్యంలో ఈ ఏడాది సభ్యత్వ నమోదు సంఖ్య పెరగడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలతో పాటు తెలంగాణలో కూడా సభ్యత్వాలు జరుగుతున్నాయి. అయితే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి వర్షాలు అడ్డంకిగా నిలిచాయి. అందుకే వారం రోజులు పాటు గడువు పెంచారు.వాస్తవానికి జనసేన ఆవిర్భావం నుంచి సభ్యత్వ నమోదు కొనసాగుతోంది.

# నిండు కుండలా శ్రీశైలం..పది గేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం,ఎగువ ప్రాంతాల నుంచి గంట గంటకు కృష్ణా వరద ప్రవాహం పెరుగుతుండడంతో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. దీంతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయానికి శ్రీశైలం పది గేట్లను పది అడుగుల మేర పైకి ఎత్తి దిగువ సాగర్కు 2,75,700 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.జూరాల నుంచి 2,81,196 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 1,07,246 క్యూసెక్కులతో కలిపి 3,88,442 క్యూసెక్కుల నీరు శ్రీశైలంలోకి వచ్చి చేరుతున్నాయి. జలాశయ గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 207.4103 టీఎంసీలుగా నమోదైంది.తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో గడిచిన 24 గంటలలో 35,315 క్యూసెక్కుల నీటితో 18.437 మిలియన్ యూనిట్ విద్యుత్తు ఉత్పత్తిని, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 25,684 క్యూసెక్కుల నీటితో 15.201 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తిని చేస్తూ దిగువ సాగర్కు 60,999 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడుకు 20,917 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్కు 1600 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కారు బీభత్సం ఇద్దరికి గాయాలు

హైదరాబాద్,జూబ్లీహిల్స్ చెక్పోస్టు వద్ద అర్ధరాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మ త్తులో బీటెక్ విద్యార్థి సాకేత్ రెడ్డి తన మిత్రుడితో కలిసి కారును డ్రైవింగ్ చేశాడు. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు నుంచి కృష్ణానగర్ వైపునకు వెళ్లే మార్గంలో కారు అదుపు తప్పింది. కారు ఫుట్ పాత్ పైకి చేరుకుని చెట్లతో పాటు.. అక్కడున్న టెలిఫోన్ స్థంభంపై కెక్కి అమాంతంగా కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవ్ చేస్తున్న సాకేత్ రెడ్డితో పాటు.. అతని మిత్రుడికి గాయాలయ్యాయి. కారులోపల ఇరుక్కుపోయిన ఇద్దర్నీ స్థానికులు బయటకు వెలికితీశారు. కారు డ్రైవర్ సాకేత్ రెడ్డికు పోలీసులు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించగా.. మద్యం మోతాదు 146 పాయింట్లుగా నమోదైంది. ప్రమాదంలో గాయపడ్డ ఇద్దర్నీ జూబ్లీహిల్స్ పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

# శ్రీవల్లి దేవసేనకు కురగాయాల అలంకారం

అవనిగడ్డ ,ఆషాడ కృత్తిక సందర్భంగా మోపిదేవి లో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం అందంగా ముస్తాబైయింది. ఆషాడ కృత్తిక సందర్భంగా స్వామివారిని అమ్మవార్లను వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. ఆషాడ మాసం కృత్తిక నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ చక్రధర్ రావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు  ఆలయ అర్చకులు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా స్వామివారి పుట్టలో పాలు పోసి స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు.

# సింగరాయకొండలో ఉద్రిక్తత

ఒంగోలు ,ప్రకాశంజిల్లా సింగరాయకొండ మండలం వెంకటేశ్వర కాలనీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పని చేస్తున్న బాషాని వెంటనే సస్పెండ్ చేయాలంటూ కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వెంకటేశ్వరకాలనీకి చెందిన సుకన్య అనే మహిళపై మామ మాలకొండయ్య దాడి చేయగా, ఫిర్యాదు చేసేందుకు ఆ మహిళ పిఎస్ కు వెళ్ళింది. అయితే అక్కడ ఏఎస్సై గా పనిచేస్తున్న బాషా మహిళ బంధువుల పట్ల దురుసుగా ప్రవర్తించంతో పాటు చేయి చేసుకోవడంతో ఈ ఆందోళన మొదలైంది. అకారణంగా తమను కొట్టిన ఏఎస్సై ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ  అరగంటకు పైగా ట్రాఫిక్ జామ్ అవగా ఎస్సై శ్రీరామ్ జోక్యం చేసుకుని బాధిత మహిళకు తగిన న్యాయం చేయడంతో పాటు ఏఎస్సై పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలపడంతో ఆందోళన సద్దుమణిగింది.

# శుభదిన్ భోజనం కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే

కాకినాడ,వ్యాయామంతో పాటు మంచి విద్యను అభ్యసించి, ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థినీవిద్యార్థులకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం పెద్దాపురపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన శుభ  దిన్ భోజనం కార్యక్రమంలో  ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.  ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి  అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి  సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ  ఈ హైస్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ  విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా  వెలగాలని కోరారు.  అనంతరం పదో తరగతి పరీక్ష ఫలితాలో మంచి ప్రగతిని , ఇటీవల ఐఐఐటీలో సీటు సాధించిన  ఆరుగురు విద్యార్థులకు దాతల అందించిన ఆర్థిక సహాయాన్ని అందించారు.  అనంతరం విద్యార్థులతో కలిసి  డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులతో పాటు మండల జనసేన పార్టీ అధ్యక్షులు  బండారు మురళి, జనసేన పార్టీ నాయకులు భోగిరెడ్డి కొండలరావు, గంగాధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి బుజ్జి  అధిక సంఖ్యలో జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేకాట క్లబ్లు తెరిపించేందుకు కృషి చేస్తా... అనంతపురం టిడిపి ఎమ్మెల్యే....!!

అనంతపురం,అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అనంతపురమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పేకాట క్లబ్ లు తెరిపించే అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడానని తెలిపారు ఆడకపోవడం వల్ల మనిషి జీవిత కాలం తగ్గిపోయిందని చెప్పారు.

## సీఎం చంద్రబాబు నాయుడు కు బారి భద్రత

### నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రానా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 31-ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గురువారం నంద్యాల జిల్లా శ్రీశైలంలో పర్యటించనున్న సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను స్వయంగా పర్యటించి తీసుకోవలసిన భద్రత చర్యల గురించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి శ్రీశైలం చేరుకున్నప్పటినుండి తిరిగి వెళ్లే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 1100 మంది పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు .ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను 11 సెక్టర్లుగా విభజించడం జరిగింది. ప్రతి సెక్టార్ కు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని ఆపై డి.ఎస్.పి స్థాయి అధికారులు నియమించడం జరిగింది.సుండిపెంట హెలిపాడ్ నుండి టెంపుల్ వరకు మరియు హెలిపాడ్ నుండి పవర్ ప్రాజెక్ట్ డాం వరకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సుమారు 180 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తూ ఒక డీఎస్పీ స్థాయి అధికారితో పాటు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను నియమించడం జరిగింది.బి.డీ టీం కు డిఎస్పి స్తాయి అధికారిని ఇతర పూర్తి పరికరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. హెలిప్యాడ్ నుండి శ్రీశైలం ముఖద్వారం, హఠకేశ్వరం, సాక్షిగణపతి, నందిసర్కిల్,వివి ఐపీలకు అతిథి గృహ పరిసర ప్రాంతాలు, కొత్తపేట సుండిపెంట స్విచ్ యాడ్ లింగాల గట్టు మరియు ఆనకట్ట మొదలగు ప్రాంతాల్లో కట్టుబిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.గ్రేహౌండ్స్ మరియు స్పెషల్ పార్టీ బలగాలతో శ్రీశైలం అడవులన్నింటిని జల్లెడ పట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకటరాముడు , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్ ఆత్మకూరు డిఎస్పి ఎ.శ్రీనివాసరావు ,పలువురు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## రెగ్యులర్ తాహాసిల్దార్ లేక అవస్థలు

### సీపీఐ పట్టణ నాయకులు కె. ప్రసాద్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 31-రెగ్యులర్ తాహాసిల్దార్ లేక కార్యాలయానికి వచ్చిన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ నాయకులు కె ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తహసీల్దార్ కార్యాలయం లో సిబ్బంది సరైన సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. గత పది రోజుల నుండి రెగ్యులర్ ఎంఆర్ఓ కార్యాలయంలో లేక ప్రజలు రోజు తమ పనులను మానుకొని సంతకాల కోసం చెప్పులు అరిగేలా తిరగడం జరుగుతుందన్నారు నంద్యాల మండల తహసీల్దార్ కార్యాలయానికి రోజు వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు వారికి ఇబ్బంది కలగకుండా ఈ సమస్యల పైన కలెక్టర్ గారు ఆర్డీవో గారు దృష్టి పెట్టాలని సిపిఐ పట్టణ నాయకులు కె. ప్రసాద్ కోరారు

# టిడ్కో లో మహిళా మార్ట్ శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 31-నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బిసి కాలనీ నందు మహిళా మార్ట్ కు బుధవారం శంకుస్థాపన చేసిన న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ ఎస్ఆర్బిసి కాలనీ అభివృద్ధికి మరియు మహిళల ఆర్థికంగా ఎదగడం కోసమే ఇక్కడ మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఎస్ఆర్బిసి కాలనీకి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వాటిని అభివృద్ధి చేస్తామని మంత్రి ఫరూక్ తెలియజేశారు . అనంతరం అక్కడికి విచ్చేసినటువంటి కాలనీ ప్రజలు ఫరూక్ గారికి సమస్యలు తెలియజేయడం జరిగింది. స్పందించిన ఫరూక్ గారు మున్సిపల్ కమిషనర్ కు మరియు సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఎస్ఆర్బిసి కాలనీలో రోడ్లు , కాలువలు , వీధి దీపాలు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో కేవలం రంగులు కొట్టుకోవడం కోసమే వారు పాటు పడ్డారే తప్ప అభివృద్ధి కోసం కాదని ఎద్దేవా చేశారు . నంద్యాలలో ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ మంత్రి ఫరూక్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. , మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా , మున్సిపల్ వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,వైయస్సార్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేరెడ్డి శివ నాగిరెడ్డి. సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రసాభాసాగా నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

### ఏ వ్యక్తిని కూడా కించపరుస్తూ మాట్లాడడం తగదు


### కౌన్సిల్లో సభ్యులు ఖండే శ్యామ్ సుందర్, తబ్రెజ్






విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 31- నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం రసాభాసాగా జరిగింది. బుధవారం చైర్ పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన కమిషనర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు కూటమి ప్రభుత్వం ఇంతవరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ఈ విషయంపై కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 56 రోజులయిందని, త్వరలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతారన్నారు. కౌన్సిలర్ తబ్రేజ్ మాట్లాడుతూ ఏ వ్యక్తిని కూడా అవమానపరుస్తూ, కించపరుస్తూ సమావేశంలో మాట్లాడడం తగదని తోటి కౌన్సిలర్ కు హితవు పలికారు. ఇలా ప్రవర్తిస్తే భవిష్యత్తులో గందరగోళం నెలకొంటుందని, ప్రజలకు ఏమి సమాధానం చెబుతామని వారు ప్రశ్నించారు. ఒక వ్యక్తి గురించి మాట్లాడితే హుందాగా మాట్లాడాలన్నారు. కౌన్సిల్లో ప్రవేశపెట్టిన అజెండాపై సభ్యులు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అజెండాలోని నాలుగవ అంశమయిన 2018- 19, 2019-20 సంవత్సరాలకు సంబంధించిన ఎస్సీ ఎస్పీ పనుల బిల్లులు 25 లక్షలను కాంటాక్టర్లకు చెల్లించాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ్యులు తిరస్కరించడంతో చైర్మన్ వాయిదా వేశారు. అలాగే 18వ అంశం నంద్యాల పట్టణంలోని శ్రీనిధి హోటల్ నుండి పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు వరకు 50 అడుగుల రహదారిని విస్తరించాలని ప్రతిపాదించగా పలువురు సభ్యులు అభ్యంతరం తెలపడంతో వాయిదా వేశారు. అలాగే పలువురు సభ్యులు తమ వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వీధి దీపాలు లేవని దేవనగర్ కౌన్సిలర్ శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని కౌన్సిలర్లు సబా దృష్టికి తీసుకొచ్చారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ పది రోజుల్లో కుక్కల కట్టడి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని సమాధానం చెప్పారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని టిడిపి కౌన్సిలర్ మాబువలి ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి మాట్లాడుతూ 60 మంది అక్రమ కట్టడాల దారులపై కోర్టులో కేసు దాఖలు చేసామని తెలిపారు. పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో ఎవరో చెప్పారని అభివృద్ధి పనులు నిలిపి వేయడం ఏంటని దేశం సులోచన ప్రశ్నించారు. .ఈ సమావేశంలో వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్ పంషావలి పలువురు కౌన్సిలర్లతోపాటు అధికారులు ఎమ్ఈఈ రమణ మూర్తి, అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి, డీఈలు జయబ ారత్ రెడ్డి, మదుకుమార్, శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన వ్యాయామ అధ్యాపకురాలుకి ఘన సన్మానం




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 31-సమాజాభివృద్ధిలో అధ్యాపకుల పాత్ర ఎంతో గొప్పదని, గౌరవంగా పదవి విరమణ పొందడం గొప్ప అదృష్టమని రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బనగానపల్లి పట్టణంలో స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాల నందు వ్యాయామ అధ్యాపకురాలు వి.విజయ కుమారి ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంను కళాశాలలో నిర్వహించారు.పదవీ విరమణ పొందుతున్న విజయ కుమారి భర్త రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ బోర్ కోఆర్డినేటర్ శివ కిషోర్ మరియు వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ కళ్యాణ్, మూర్తి మరియు రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ జి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది క్రీడాకారులను ఒక ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి పదవి విరమణ పొందడం సంతోషదగ్గ విషయం అన్నారు.పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. తాను కూడా డిగ్రీ చదువుతున్నప్పుడు తరగతి గదులు రేకుల షెడ్డులు గా ఉండేవని గుర్తు చేస్తూ విద్యార్థులు చూడవలసినది తరగతి గదులు కాదు విద్యను ఏ విధంగా బోధిస్తున్నారో చూడాలని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడల అభివృద్ధి కొరకు వ్యాయామ విద్య విభాగానికి లక్ష రూపాయల నగదును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వేణుగోపాల్ కు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో వ్యాయామ విభాగం అధ్యాపకుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కోఆర్డినేటర్ శివ కిషోర్ మాట్లాడుతూ వేమ విద్యా విభాగానికి విజయ కుమారి అందించిన సేవలు, సహకారాలు చిరస్మరణీయం కొని ఆడారు.

## పెన్షన్ పంపిణీలో కార్యకర్తలు హాజరుకండి..





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆగస్టు 1 వ తేదీన ఉదయం 6 గంటలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్క వార్డ్, బూత్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరై లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలి :-సిపిఎం




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 31 లారీ డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు పెంచడంలో లారీ యజమానులు మొండి వైఖరి విడనాడి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లారీ డ్రైవర్లు, క్లీనర్లు 9 రోజులుగా సమ్మె చేస్తున్నా సమస్యలు పరిష్కరించకుండా లారీ యాజమాన్యం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని రోజువారి జీవనానికి ఉపయోగించే విద్యుత్ బిల్లులు మొదలుకొని గ్యాస్ బిల్లుల వరకు ఆకాశాన్ని అంటతావుంటే లారీ కార్మికులు చాలీచాలని వేతనాలతో బతుకుతూ వారి కుటుంబాలు చీకటిలో మగ్గుతున్నాయని లారీ కార్మికుల పిల్లలను విద్యాభ్యాసం చదివించుకునే పరిస్థితుల్లో కూడా లేకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు లారీ కార్మికుల తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తా ఉంటే సమ్మెను అదునుగా చేసుకొని పట్టణంలోని వ్యాపారవేతలు నిత్యవసర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ పేద ప్రజలపై పెనుబారం మోపుతున్నారని వారన్నారు తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, లేబర్ కార్యాలయం ఉన్నతాధికారులు స్పందించి లారీ కార్మికుల సమస్యలను లారీ యాజమాన్యంతో మాట్లాడి సామరస్యంగా పరిష్కరించాలని లేని యెడల భారీ కార్మికుల సమ్మెను ఆసరాగా చేసుకుని పేద ప్రజలను దోపిడీకి పాల్పడుతున్న నిత్యవసర వస్తువుల యాజమాన్యం దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారుఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు చిన్న రహిమాన్,ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల సహకరించాలి..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- బుధవారం డోన్ పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్తు లైన్లు మార్పు కారణంగా మహాలక్ష్మి హాస్పిటల్, కృష్ణానగర్, పుండరీ నగర్, అయ్యప్ప స్వామి గుడి, కురుకుందు కాలనీ, గాంధీనగర్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి 2:00 వరకు కరెంటు నిలిపివేయడం జరుగుతుందని ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు.

## రాష్ట్రంలో పేకాట క్లబ్లు తెరిపించేందుకు కృషి చేస్తా... అనంతపురం టిడిపి ఎమ్మెల్యే....!!

అనంతపురం అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అనంతపురమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పేకాట క్లబ్ లు తెరిపించే అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడానని తెలిపారు. ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. పేకాట ఆడకపోవడం వల్ల మనిషి జీవిత కాలం తగ్గిపోయిందని చెప్పారు...సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో....!!

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190